بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 40

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly **BADAR** Qadian

TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

08 డిసంబర్ 2016, 7 రబి ఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 08 ఫతహ్ 1395, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**దైవ అవతారుల పట్ల నిర్లక్ష్యము వహించు విషయం పట్టుబడకుండా ఉండునది కాదు. ఈ పాపమునకు మూల కారణం నా దిక్కరణ కాదు, ఎవరి ఘనతను కీర్తింపజేయుటకు నేను అవతరించినానో అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి దిక్కరణగా భావించడం వలన పాపముగా లెక్కించబడును. నన్ను స్వీకరించని వ్యక్తి వాస్తవానికి నన్ను కాకుండా నా అవతరణను గూర్చి భవిష్యవాణి చేసిన వారి(స)ని తిరస్కరించిన వాడగును.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

గతంలో చర్చించిన అంశం దృష్ట్యా మరల తెల్పునది ఏమనగా అబ్దుల్ హఖీం ఖాన్ తన మసీహ్ దజ్జాల్ సంచికలో నా భవిష్యవాణులన్ని పూర్తి గాకుండా మిగిలి పోయాయి అని ఇతర వ్యతిరేకులను మోసం చేసినట్లుగా ప్రజలను కూడ మోసం చేయుటకు ప్రయత్నించాడు. ఆ క్రమములోనే అతడు అబ్దుల్లాహ్ ఆథమ్‌ను గూర్చి చేసిన భవిష్యవాణి, అహ్మద్ బేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు అతని మిత్రులను గూర్చి చేసిన భవిష్యవాణి పూర్తి కాలేదని వాగ్దానం చేస్తు వ్రాయడం జరిగనది. కాని ఆ భవిష్యవాణులు అల్లాహ్ సాంప్రదాయము ప్రకారమే పూర్తి అయినట్లు నేను గతంలోనే పదే పదే నిరూపించాను. అబ్దుల్లా ఆథమ్ మరియు అహ్మద్ బేగ్ అల్లుడికి చెందిన ఈ రెండు భవిష్యవాణులు నిబంధనలతో కూడినవని నేను వందల సార్లు తెలిపాను. అబ్దుల్లా ఆథమ్‌ను గూర్చి చేసిన భవిష్యవాణిలో ఒకవేళ అతడు సత్యమును బహిర్గతపర్చనిచో, అతడు 15 మాసాలలో నాశనమగునని తెలుపబడినది. అతడు బహిరంగముగా మరల ముసల్మాను కావాలనే నిబంధన ఆ భవిష్యవాణిలో ఎక్కడా లేదు. పూర్వ స్థితికి చేరుకోవడమనేది హృదయానికి చెందిన అంశం. 1. కావున అతడు 60 నుండి 70 మంది వరకు కూర్చున్న ఆ సమూహంలోనే భవిష్యవాణి వినడంతోనే తన పూర్వ స్థితికి చేరుకునేందుకు సిద్దమైనట్లుగా ఆహాభావాలను వ్యక్త పర్చినాడు. అనగా నేను అతనికి భవిష్యవాణిని వినిపిస్తూ, నీవు మా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి నీ పుస్తకములో దజ్జాలు అని వ్రాసినావు. కావున అందుకు శిక్షగా 15 మాసాలలోనే నీ జీవితం నాశనం చేయబడుతుందని ఈ భవిష్యవాణిలో గలదని నేను సభా పూర్వకముగా తెల్పినప్పుడు, అతని స్థితిలో మార్పు కల్గింది. అంతేగాకా అతడు తన నాలుకను బయటకు తీసి, రెండు చేతులతో రెండు చెవులు పట్టుకొని, నేను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి దజ్జాల్ అని వ్రాయలేదని సభ పూర్వకముగానే గట్టిగా తెలుపడం జరిగినది. ఆ సభలో అమృత్‌సర్‌కు చెందిన యూసుఫ్ షా అనే ఒక ముస్లిం భూస్వామి కూడ ఉండెను. అంతేగాకా అనేకులు క్రైస్తవులు, ముస్లింలు కూడ ఉన్నారు. ప్రత్యేకించి క్రైస్తవ ధర్మమునకు చెందిన నాయకుడు డాక్టర్ మార్టిన్ క్లార్క్ గారు కూడ ఉన్నారు. ఆ తరువాత అతడు నాపై హత్యా నేరంను కూడ మోపినాడు. ఆ సభలో అలా జరిగినదా? లేదా? అని వారందరిని ప్రమాణ పూర్వకముగా అడుగవలెను. ఒకవేళ నిజముగానే అబ్దుల్లాహ్ ఆథమ్ నోటి నుండి ఆ పదాలు వెలువడినచో, ఆ పదాలు వినయం, వినమ్రత వలన వెలువడినవా? లేకా సరదా కోసం వెలువడినవా? అని అతనినే ప్రశ్నించాలి. నేను మాత్రం ఇంత వినయం, వినమ్రతతో కూడిన పదాలను నా జీవితంలో ఏ క్రైస్తవుని నోటి నుండి వెలువడుచుండగా వినలేదు, చూడలేదు. వాస్తవానికి వారి పుస్తకాలలో అధికముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తిట్ల పురాణాలతో నింపేవారు. అలాంటిది ఒక వ్యతిరేకుడు, చర్చలు కొనసాగుచున్న సమయంలోనే ఎంతో వినయంను, వినమ్రతను ప్రదర్శిస్తూ దజ్జాల్ పదమును వాడలేదని తెల్పిన తరువాత కూడ 15 మాసాల వరకు నిశ్శబ్ధమును వహిస్తూ, రోదించినప్పుడు అల్లాహ్ తాలా దృష్టిలో దైవ మన్ననల నుండి ప్రయోజనం పొందు అర్హతను కూడ అతడు కోల్పోయాడా?. 2. ఆ తరువాత కూడ అతడు చాలా కాలం వరకు జీవించి యుండకుండా కేవలం కొన్ని మాసాలలోనే మరణించాడు. ఆ తరువాత కాలంలో అతడు ఎలాంటి దుశ్చర్యలకు కూడ పాల్పడలేదు. అతనిని గూర్చి అతని మరణం తరువాత చెప్పబడు చున్నదంతయు క్రైస్తవుల కట్టు కథలు మాత్రమే. మొత్తానికి భవిష్యవాణి అతని మరణం గూర్చి చేయబడినది. దాని ప్రకారమే అతడు నా జీవితంలోనే మరణించెను. దేవుడు నా ఆయుష్షును పెంచినాడు. అతని జీవితాన్ని నాశనం చేసాడు. ఇప్పుడు అతడు నిర్ణీత సమయంలోనే మరణించలేదని వాదించడం ఎంతటి దౌర్జన్యం, ఎంతటి దౌర్భాగ్యము. ఓ దౌర్భాగ్యులారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెలుపబడిన యూనుస్ ప్రవక్త జీవితంను గూర్చి కూడ మీరు తెలియకుండా ఉన్నారా?. యూనుస్ అలైహిస్సలాం చేసిన భవిష్యవాణిలో ఎలాంటి నిబంధన కూడ లేకుండెను. అయినా కూడ వారి సమాజం కేవలం ప్రశ్చత్తాపం, ప్రాయశ్చిత్తంతోనే శిక్ష నుండి కాపాడబడిరి. వాస్తవానికి వారి సమాజం కేవలం 40 రోజులలోనే నాశనమగునని అల్లాహ్ తాలా ఖచ్చితముగా తెలిపెను. మీరే చెప్పండి వారి సమాజం ఆ భవిష్యవాణి ప్రకారం 40 రోజులలోనే నాశనమైనదా?. ఒకవేళ మీకు ఆధారము కావలసి వచ్చినచో దుర్రే మన్సూర్‌లో వారి చరిత్రను గూర్చి చదువుము. లేదా యూనా ప్రవక్త పుస్తకమును చదువుము. హద్దులు మీరి ఎందుకు ప్రవర్తిస్తున్నారు?. ఏదో ఒక రోజు మరణంను పొందరా?. దుశ్చర్యలు, విశ్వాసం రెండు ఒకే చోట ఏకం కాలేవు.

1). ఒకవేళ ఎవరి గురించైన అతడు 15 మాసాలలో పిచ్చివాడగునని భవిష్యవాణి చేసినప్పుడు, ఒకవేళ అతడు 20 మాసాలలో పిచ్చివాడైనచో, అతని చేతులు, కాళ్ళు పడిపోయినచో ఆ భవిష్యవాణి పూర్తి అయినట్లా? కానట్లా? మీరే చెప్పండి. వాక్యపు వాస్తవికత వైపు దృష్టి కేంద్రీకరించగలరు.

2). ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అబ్దుల్లాహ్ ఆథమ్ మరియు పండిత్ లేఖ్రామ్‌లను గూర్చి మరణం సంభవించునని భవిష్యవాణి చేయడమైనది. కాని అబ్దుల్లాహ్ ఆథమ్ వినయంను, వినమ్రతను ప్రదర్శించడం వలన మరణం గూర్చి నిర్ణయించిన వ్యవధి నుండి కొన్ని మాసాల తరువాత మరణించెను. కాని లేఖ్రామ్ భవిష్యవాణి విన్న తరువాత కూడ తన దుశ్చర్యల నుండి దూరం ఉండలేదు. పైగా దారులలో, సమూహాలలో మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడు. అందువలనే అతనికి నిర్దేశించిన వ్యవధి కన్న ముందే మరణం సంభవించినది. మరో సంవత్సరము జీవించే వాడు కాని త్వరగా మరణంను పొందినాడు. అల్లాహ్ తాలా అబ్దుల్లాహ్ ఆథమ్‌తో తన కరుణా స్వభావంను ప్రదర్శించెను. కాని లేఖ్రామ్ పట్ల తన ఉగ్ర స్వభావంను ప్రదర్శించెను.

(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 192-194)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 08 Dec 2016 Issue No.40

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు నవంబర్ 11, 2016 నాటి జుమా ప్రసంగములో తహరీకె జదీద్ యొక్క నూతన సంవత్సర ప్రారంభవోత్సవ ప్రకటణ చేసిరి. అక్టోబర్ 31, 2016 నాటికి తహరీకె జదీద్ 82 వసంతాలు పూర్తి చేసుకొని, నవంబర్ 1 వ తేది నుండి 83 వ వసంతములోకి అడుగు పెట్టినది.**

మన ప్రియతమ ఆధ్యాత్మిక నాయకుడు ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు నవంబర్ 11, 2016 నాటి జుమా ప్రసంగములో తహరీకె జదీద్ యొక్క నూతన సంవత్సర ప్రారంభవోత్సవ ప్రకటణ చేసిరి. అక్టోబర్ 31, 2016 నాటికి తహరీకె జదీద్ 82 వసంతాలు పూర్తి చేసుకొని, నవంబర్ 1 వ తేది నుండి 83 వ వసంతములోకి అడుగు పెట్టినది. హుజూర్ గారు పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశముల ఆధారముగా ఆర్థిక త్యాగముల యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను, ఆవశ్యకతను, ప్రతిఫలమును వివరించిరి. ప్రపంచ దేశాలలో గల అహ్మదీయుల త్యాగస్ఫూర్తికి చెందిన కొన్ని వాక్యలను కూడ వినిపించిరి. చివరికి ప్రపంచము మొత్తములో ఆర్థిక త్యాగాలు చేయువారి నివేధికను కూడ వారు చదివి వినిపించిరి. హుజూర్ గారు చదివి వినిపించిన నివేధికను అనుసరించి కొన్ని ముఖ్యవిషయాలను మీముందు ప్రస్తావించడం జరుగుతుంది.

గత సంవత్సరము అంతర్జాతీయ్య జమాఅత్ అహ్మదియ్యకు ఒక కోటి తొమ్మిది లక్షల ముప్పైమూడు వేల పౌండ్ స్టిర్లింగ్ ను త్యాగము చేయు భాగ్యము లభించినది. అల్ హంద్ లిల్లాహ్. ఈ చందా ఇంతకు పూర్వపు చందా కన్న 17 లక్షల 70 వేల పౌండ్స్ అధికము.

దేశాల స్థానమును పరిశీలించినచో పాకిస్తాన్ గత సంవత్సరము వలె ప్రథమ స్థానములో ఉండగా, జర్మని రెండవ స్థానంలో, ఇంగ్లాండ్ మూడవ స్థానములో, అమెరికా నాలుగవ స్థానములో, కెనడా ఐదవ స్థానములో, భారత దేశము ఆరవ స్థానములో, ఆస్ట్రేలియా ఏడవ స్థానంలో, మిడిల్ ఈస్ట్ దేశము ఎనమిదవ స్థానములో, ఆఫ్రికా తొమ్మిదవ స్థానములో, మరో మిడిల్ ఈస్ట్ దేశము పదవ స్థానము, ఘూనా పదకొండవ స్థానము, స్విట్జర్లాండ్ పన్నెండోవ స్థానములో నిలిచాయి.

అల్లాహ్ తాలా అనుగ్రహముతో తహ్రీక్ జదీద్ చందాలో పాల్గొన్న వారి సంఖ్య మొత్తము 14 లక్షల, నాలుగు వేల కన్న అధికముగా నున్నది. గత సంవత్సరముతో పోల్చినచో ఈ సంవత్సరము 90 వేల మంది అధికముగా పాల్గొనిరి. ఈ చందాలో క్రొత్తవారిని అధిక సంఖ్యలో చేర్చుటకు ప్రోత్సహించిన దేశాలు క్రమముగా బెనిన్, నైజీరియా, మాలి, బుకీనా ఫాసో, ఘూనా, లైభీరియా, సింగాల్, మరియు కామ్రూన్ అని హుజూర్ గారు ప్రకటించిరి. ప్రపంచములో నున్న అహ్మదీయులందరు ఈ విషయములో చాలా శ్రద్ధను కనబర్చాలని హుజూర్ గారు ప్రోత్సహించిరి.

భారత దేశములో గల వివిధ జమఅత్‌లు పొందిన స్థానములు ఈ క్రింది విధముగా గలవు. మొదటి స్థానం కరుళాయి (కేరళ) , రెండవ స్థానం కాలికట్ (కేరళ), మూడవ స్థానం హైదరాబాద్ (తెలంగాణ) , నాలుగవ స్థానం పత్త పిరియం (కేరళ), ఐదవ స్థానం ఖాదియాన్ (పంజాబ్), ఆరవ స్థానం కన్నూర్ సిటి (కేరళ), ఏడవ స్థానం పయంగాడి (కేరళ), ఎనిమిదవ స్థానం దిల్లి, తొమ్మిదవ స్థానం కలకత్తా (బెంగాల్), పదవ స్థానం సిలూర్ (తమిళనాడు).

భారత దేశంలో మొదటి పది స్థానాలు సాధించిన రాష్ట్రాలు ఈ క్రింది విధముగా గలవు.

1) కేరళ, 2) కర్ణాటక, 3) ఆంధ్ర ప్రదేశ్, 4)తమిళనాడు, 5) జమ్ము కశ్మీర్, 6) ఒడిశా, 7) పంజాబ్, 8) బెంగాల్, 9) దిల్లి, 10) మహారాష్ట్ర.

హుజూర్ అన్వర్ గారు ఇట్లు తెల్పిరి: భారతదేశములో అభివృద్ధి పథములో నడుస్తున్నది. గతంలో చాలా వెనుకబడి ఉండేది.

దేశాల స్థానము దృష్ట్యా భారతదేశము ఆరవ స్థానములో స్థిరపడినది. ఈ విషయము భారతీయ అహ్మదీయులందరికి ఎంతో ఆనందంను కల్గించును. అంతేగాకా ఇది తహ్రీకె జదీద్ పదవి దారులకు, సేవకులకు కూడ సంతోషమును కల్గించు విషయము. వారి ప్రయత్నములు ఫలించి భారతదేశము గత స్థానమును నిలదొక్కుకో గలిగినది.

పాఠకులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 2010 పూర్వము వరకు భారతదేశము ఏడవస్థానములో ఉన్నప్పటికి, 2010 నుండి ఒక స్థానమును అధిగమించి ఆరవస్థానమునకు చేరుకుంది. ఆ తరువాత క్రమముగా ఈ ఆరవ స్థానమునే నిలదొక్కు కొనుచు వస్తున్నది. కాని 2015 వ సంవత్సరములో అనుకోకుండా తన ఆరవస్థానమును కాపాడుకోలేక ఒక స్థానమును కోల్పోవుచూ మరల ఏడవ స్థానమునకు చేరుకొనెను. ఆ సంవత్సరము ఆస్ట్రేలియా దేశము భారత దేశముతో పోటిపడుచూ ఒక స్థానమును అధిగమించి ఆరవ స్థానమును చేజిక్కించుకున్నది. ఫలితముగా భారతదేశము ఏడవ స్థానముతో సంతృప్తి చెందవలసి వచ్చినది. కాని ఈ సంవత్సరము అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అందరి కృషి, సహకారంతో తాను కోల్పోయిన స్థానమును మరల చేజిక్కించుకొని ఆరవస్థానమును చేరుకున్నది. అల్ హంద్ లిల్లాహ్, సుమ్మ అల్ హంద్ లిల్లాహ్. తహ్రీకె జదీద్ పదవిదారులు, చందా ఇన్స్పెక్టర్లు, సేవకులు, కార్యకర్తలు రాత్రింభవళ్ళు శ్రమించి తాము కోల్పోయిన స్థానమును మరల దక్కించుకున్నందుకు మనస్ఫూర్తిగా వారందరు అభినందించుటకు అర్హులేనని ఈ సందర్భమును తెలుపడం జరుగుచున్నది. అంతేగాకా జమాఅత్ సభ్యులు తమ చందాలను తమ శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పెంచుతూ నిర్ణీత సమయంలో చెల్లించినందుకు మరియు భారతదేశం ప్రపంచ దేశాలలో ఆరవస్థానమును సాధించుటకు దోహదపడినందుకు భారతదేశ అహ్మదీయులందరు కూడ అభినందనలకు అర్హులేనని కూడ ఈ సందర్భముగా తెలుపడమైనది.

ఈ సందర్భమున భారతదేశ అహ్మదీయులందరికి తెలుపునది ఏమనగా ఈ ఆధ్యాత్మిక పోటీలో పోరాడడం చాలా కష్టముతో కూడిన పని. ఒకవేళ మనము మన శక్తి సామర్థ్యములకు అనుగుణంగా ఈ మార్గములో త్యాగము చేయనిచో ఈ ఆధ్యాత్మిక పోటిలో మరొక దేశము ముందుకు వెళ్ళగలదు. అలా జరిగినచో మనము ఎంతో బాధపడవలసి యుండును. చింతించ వలసి వచ్చును.

వాస్తవమేమనగా మనము గత కొన్ని సంవత్సారాలుగా ఆరవ స్థానంలోనే ఉన్నాము. కావున ఇకనైన మనము మరో స్థానమును అధిగమించుచు ఐదవ స్థానమునకు చేరుటకు సాధ్యమైనంత వరకు మనము ప్రయత్నించవలసి యున్నది. అందుకొరకు తమ చందాలను

**(7వ పేజిలో చదువగలరు)**




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz